ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY





జన్నారంలో కల్యాణంలో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నస్పూర్ కాలనీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు



నస్పూర్ వెంకటేశ్వర ఆలయంలో కల్యాణం జరిపిస్తున్న పండితుడు

జగదభి రాముడి కల్యాణం..
జగమంతా ఆనందం

- జిల్లా వ్యాప్తంగా వైభవంగా సీతారాముల కల్యాణం
- మార్మోగిన రామనామస్మరణ
- పులకించిన భక్తజనం

జిల్లా వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమి వేడుకలను భక్తులు వైభవోపేతంగా జరుపుకున్నారు. చలువ పందిళ్ల కింద కల్యాణ వేదికలను సుందరంగా ముస్తాబు చేయగా కల్యాణ వేడుకను భక్తకోటి తిలకించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి.. అభిజిత్ లగ్నంలో వేదపండితులు జీలకర్ర బెల్లం పెట్టారు. అనంతరం మాంగళ్యధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల కల్యాణ వేడుకను భక్తులు కనులారా తిలకించి పులకించిపోయారు. ఈ సందర్భంగా రామనామస్మరణ మార్మోగింది.

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో వేద మంత్రోచ్చరణల మధ్య సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గర్మిళ్ల(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాలలో శ్రీరామాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, రాజకుమారి దంపతులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు విజిత్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో సీతారాముల కల్యాణం సందర్భంగా కల్యాణ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు లక్కీడ్రా ద్వారా ఎంపికైన మహిళలకు చీరలను అందజేశారు.

మంచిర్యాల క్రైం (ఆంధ్రజ్యోతి): పాత మంచిర్యాలలో పూజారి రాజేంద్రశర్మ ఆధ్వర్యంలో ఆకుల తిరుపతి, భాగ్యలక్ష్మీ, సిద్దం వెంకటస్వామి-జ్యోతి దంపతులు కల్యాణ మహోత్సవలో పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పట్టు వస్త్రాలు సమర్పించారు. మంచిర్యాల నియోజకవర్గం పలు ఆలయాల్లో సీతారాములు కల్యాణోత్సవలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పాల్గొని పూజ క్యాక్రమాలు నిర్వహించారు. రామలింగేశ్వర ఆలయంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, విజిత్‌రావు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జన్నారం (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొనకల్ గ్రామంలో జరిగిన వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై పూజలు చేశారు. తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పాల్గొని పూజలు చేశారు.

దండేపల్లి(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గూడెం సత్యనారయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సీతారాములకు పట్టు వస్త్రాలను, ముత్యాల తాలంబ్రాలు సమర్పించారు.

నస్పూర్(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆయా ఆలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, సింగరేణి డైరెక్టర్ సూర్యనారాయణ దంపతులు, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ దంపతులు, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌భక్తాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, అధ్యక్షుడు తోట సురేష్, కృష్ణాకాలనీలోని శివాలయ కమిటీ గౌరవాధ్యక్షుడు బరపటి మారుతి, అధ్యక్షుడు కొల్లూరి మల్లేష్, ప్రధాన కార్యదర్శి బోరే శ్రీనివాస్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోదండరాం ఆలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బెల్లంపల్లి రూరల్ (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుగ్గ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి సంధ్యారాణి దంపతులు, అప్పాల చంద్రశేఖర్ లక్ష్మీ దంపతు లు, నాయకులు మల్లేశ్, మహేశ్, భరత్, ఆలయ కమిటీ ఈవో బాపు రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

తాండూర్ (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తాండూర్ సీఐ కుమారస్వామి పర్యవేక్షణలో మాదారం ఎస్ఐ సౌజన్య, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కాసిపేట (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవాపూర్, సల్పలవాగు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరయ్యారు.

నెన్నెల (ఆంధ్రజ్యోతి): నెన్నెల, గంగారం గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు.

కన్నెపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్కాపూర్‌లో నిర్వహించిన కల్యాణానికి మాజీ ఎంపీపీ మాధవరపు సృజననర్సింగరావు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

చెన్నూరు (ఆంధ్రజ్యోతి): చెన్నూరు పట్టణంతో పాటు మండలంలో శ్రీరామనవమి వేడుకలు జరిగాయి. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి సుద్దాల గ్రామంలో సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

వేమనపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేమనపల్లి, నీల్వాయి, బమ్మెన తదితర గ్రామాల్లోని ఆలయాల్లో వేడుకలు వైభవంగా జరిగాయి.

భీమారం (ఆంధ్రజ్యోతి): భీమారం మండల కేంద్రంలోని కోదండరామాలయంలో సీతారాముల కళ్యాణాన్ని ఆలయ చైర్మన్ చేకుర్తి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి హాజరై సీతారాములకు పూజలు చేశారు.

జైపూర్ (ఆంధ్రజ్యోతి): జైపూర్ ఎస్టీపీపీలోని కోదండరామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పాల్గొన్నారు. వేడుకల్లో రాష్ట్ర కనీస వేతన సలహా సంఘం చైర్మన్ జనక్‌ప్రసాద్, ఎస్టీపీపీ ఈడీ చెన్నకేశవుల చిరంజీవి , జీఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 3వ జోన్ సీతారామ చంద్రస్వామి ఆలయంలో, మారుతినగర్ ఆంజనేయస్వామి ఆలయం, పట్టణంలోని 6వ వార్డు నార్లపూర్‌లో గల సీతారాముల ఆలయంలో కల్యాణానికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు.

మందమర్రిరూరల్ (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొన్నారంలో భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

భీమిని (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో పోతురాజుల రాజయ్య, బానక్క దంపతులు కల్యాణం నిర్వహించి, హోమాలు నిర్వహించారు.

కోటపల్లి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వంగళ సంతోష్-సుమలత దంపతులు కల్యాణాన్ని నిర్వహించి అన్నదానం చేశారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ (ఆంధ్రజ్యోతి): రామకృష్ణాపూర్ కోదండరామాలయంలో కల్యాణాన్ని నిర్వహించారు.



మంచిర్యాల గౌతమినగర్ రామాలయంలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు



చెన్నూర్ : సుద్దాలలో సీతారాములను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే



నెన్నెల : గంగారం శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వినోద్



సల్పలవాగు రామాలయంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



కన్నెపల్లిలో ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



తాండూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



పాత మంచిర్యాల రామలింగేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో భక్తులు

సత్యదేవుడిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

దండేపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడెం సత్యనారాయణస్వామి దేవస్థానంలో కలెక్టర్ కుమార్ దీపక్ దంపతులు సత్యదేవుడిని ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు కలెక్టర్ దంపతులకు స్వామివారి శేష వస్త్రాలతో పాటు చిత్రపటం తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ కార్యనిర్వహనాధికారి సంకటాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



కలెక్టర్ దంపతులకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఈవో

రాష్ట్రానికే తలమానికంగా మంచిర్యాల అభివృద్ధి: ఎమ్మెల్యే



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 50కోట్లతో చేపట్టిన ఆసుపత్రి పనులు పూర్తి చేశామన్నారు. మరో 250 కోట్లు త్వరలోనే మంజూరవుతాయన్నారు. మంచిర్యాల నియోజకవర్గాన్ని విద్య, వైద్య రంగాల్లో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఆసుపత్రిని 2027 జూన్ కల్లా అందుబాటులోకి తెస్తామన్నారు. ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ పాత విగ్రహం ఉన్న చోట కొత్తగా 12ఫీట్ల ఎత్తుతో పార్లమెంట్ నమూనాపై అంబేద్కర్ విగ్రహాన్ని, మహాప్రస్థానాన్ని ఈ నెల 14న ప్రారంభిస్తామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను, నాయకులను ప్రజలు మర్చిపోయారన్నారు. అందువల్లే బీజేపీ నాయకులు నియో జకవర్గంలోని దండేపల్లిలో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడగడం మానుకోవాలన్నారు. అయోధ్య నిర్మించిన ప్రాంతంలోనే ఓడిపోయినప్పటికీ బీజేపీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు. మతం కాదు మానవత్వం ఉండాలని మతంకంటే మానవత్వమే గొప్పదన్నారు.

అభివృద్ధి సంక్షేమాలనే తాను నమ్ముకున్నానని ప్రజల రుణం తప్పకుండా తీర్చుకుంటానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తుండడంతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, భానేష్, బొలిశెట్టి కిషన్, దశరథం, కాటం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి : ఎస్ఐ

జన్నారం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): యువత సన్మార్గంలో నడవాలని ఎస్ఐ రాజవర్ధన్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్‌లోని యువకులకు వాలీబాల్ కిట్‌లను అందించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చదువుతోపాట క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం మహిళలతో సమావేశం నిర్వహించి ఎలాంటి ఇబ్బందులున్నా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు ఉన్న వారికి పని కల్పిస్తాం

● శ్రావణ్, ఈజీఎస్ ఏపీవో



ఆంధ్రజ్యోతి : జాబ్‌కార్డు కలిగిన కూలీల కు ఉపాధి హామీ పనులు కల్పించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారు?

ఏపీవో : జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మండ లంలో 9,958 జాబ్ కార్డులు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు అందేలా చూస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఉపాధి హామీ పథకంలో ఎలాంటి పనులు చేపడుతున్నారు.?

ఏపీవో : ఉపాధి హామీ పథకంలో ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, వర్మికంపోస్టు, అజోల గడ్డి పెంచడం, మొక్కల పెంపకం తదితర పనులు గుర్తించి చేపడుతున్నాం. బీడు భూములను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : పశువుల పాకలు, మేకలు, గొర్రెల షెడ్లు పూర్తయ్యాయా?

ఏపీవో : మండలంలో 11 పశువుల పాకలు, 9 గొర్రెల షెడ్లు పూర్తయ్యాయి. నిర్మాణ దశలో ఉన్న వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : పని ప్రదేశంలో వసతులు కల్పిస్తున్నారా?

ఏపీవో : పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పిస్తున్నాం. ప్రభుత్వ సూచన ప్రకారమే పని వేళలు నిర్ణయించాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- వాంకిడి, ఆంధ్రజ్యోతి

తీరనున్న విద్యుత్ కష్టాలు

● తుది దశకు చేరుకున్న 132/33 కేవీ సబ్‌స్టేషన్ పనులు
● నాలుగు మండలాలకు అంతరాయం లేకుండా సరఫరా

కౌటాల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు విద్యుత్ కష్టాలు తీరనున్నాయి. కౌటాలలో 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. దీంతో కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, సిర్పూర్ మండలాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సేవలు అందనున్నాయి. ప్రస్తుతం ఈజ్‌గాం సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరుగు తోంది. దూర భారంతో సమస్యలు తలెత్తుతున్నాయి. వర్షం కురిసినా, గాలి దుమారం వచ్చినా గంటల తర బడి విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నది.

● అటవీప్రాంతం మీదుగా..

ఈజ్‌గాం సబ్‌స్టేషన్ నుంచి అటవ్రాంతం మీదుగా సిర్పూర్(టి) ఉప కేంద్రానికి విద్యుత్తు సరఫరా జరుగుతోంది. అక్కడి నుంచి కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు మండలాలకు సరఫరా చేస్తున్నారు. సుమారుగా వంద కిలోమీటర్ల మేర దూరభారం ఉండడంతో ఏ చిన్న సమస్య తలెత్తినా ట్రాన్స్‌కో అధికారులు అటవీప్రాంతంలో విద్యుత్ స్తంభాలను జల్లెడ పట్టాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో నాలుగు మండలాలకు తరుచూ విద్యుత్ సమస్య తలెత్తేది. సమస్యను పరిష్కరించేందుకు రెండేళ్ల క్రితం రూ. 3.5 కోట్ల నిధులతో కౌటాల సమీపంలో 132/33 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేశారు. కొద్ది రోజుల పాటు స్థల వివాదం కారణంగా పనులు నిచిపోయాయి. ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల చొరవతో పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ఈజ్‌గాం నుంచి కౌటాల వరకు టవర్‌లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. సబ్‌స్టేషన్‌లో సైతం పనులు తుదిదశకు చేరుకున్నాయి. కౌటాల 132/33 కేవీ ఉపకేంద్రంలో మొత్తం నాలుగు విద్యుత్ సరఫరా ఫీడర్లు, 16 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నుంచి కౌటాల, సిర్పూర్(టి), బెజ్జూరు, లోనవెల్లి, గుండాయిపేట, రవీంద్రనగర్, ఖర్జెల్లి, సబ్‌స్టేషన్ల పరిధిలోని సుమా రుగా 320 గ్రామాలకు సరఫరా చేయనున్నారు. రాబోయే కాలంలో విద్యుత్ లోడ్ పెరిగినా తట్టుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు.



కౌటాలలో నిర్మించిన 132/33 కేవీ సబ్‌స్టేషన్

యువకుడి అదృశ్యం



అనిల్

కాసిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మద్దిమాడకు చెందిన సంద్ర అనిల్ (30) అనే యువకుడు అదృశ్యమయ్యాడు. దేవాపూర్ ఎస్‌ఐ ఆంజనేయులు కుటుంబీకులు తెలిపి న వివరాల ప్రకారం.. ర్యాలీగడ్‌పూర్‌కు చెందిన అనిల్ భీంపూర్‌కు చెందిన సంగీత తో గత ఏడాది వివాహమైంది. ఉపాధి కోసం గత సంవత్సరం మద్దిమాడకు వచ్చా రు. కూలీపనులు చేసే అనిల్ ఇటీవల కాలంలో మద్యానికి బానిసయ్యాడు. మద్యం తాగవద్దని భార్య మందలిం చడంతో ఆవేశానికి గురై శుక్రవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. అనిల్ తండ్రి సంద్ర లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712656573 నంబరుకు తెలియజేయాలని కోరారు.

అప్పుల బాధ భరించలేక వివాహిత ఆత్మహత్య



రమ్య మృతదేహం

కాసిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండల కేంద్రానికి చెందిన దుర్గం రమ్య (27) అనే వివాహిత అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. కాసిపేట ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రమ్యకు కాసిపేట మండల కేంద్రానికి చెందిన రాజమల్లుతో తొమ్మిదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వ్యవసాయ కూలీ పనులు చేసుకుని జీవిస్తున్న వీరి కుటుంబంలో భర్తకు పక్షపాతం వచ్చి మంచాన పడ్డాడు. ఆసుపత్రి ఖర్చుల కోసం అప్పులు చేసిన రమ్యకు అప్పులు తీర్చడం ఇబ్బందిగా మారింది. అప్పులు ఇచ్చిన వారు అప్పు చెల్లించాలని నిలదీయడంతో మనస్తాపానికి గురైన రమ్య ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబీకులు 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెం దినట్లు తెలిపారు. రమ్యకు భర్త, కూతురు ఉన్నారు. రమ్య తండ్రి కుమ్మరి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



వెల్గనూర్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

దండేపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. దండేపల్లి మండలం వెల్గనూర్‌లో దేవాదాయ ధర్మదాయ శాఖ నిధులతో పాటు గ్రామస్థుల విరాళాలు సేకరించి నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ సహిత దాసాంజనేయ ఆలయాన్ని శ్రీరామ నవమి రోజున ఆదివారం ఎమ్మెల్యే శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. గ్రామస్థులు గ్రామంలో నూతన ఆలయాన్ని ఎంతో సుందరంగా నిర్మించడం పట్ల ఆలయ కమిటీని అభినందించారు. గ్రామంతో పాటు మండల ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఆలయంలో ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రోజుల పాటు ఆలయం వద్ద అన్నదానం వితరణ కోసం 50వేలు రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ముందుగా ఎమ్మెల్యేను పార్టీ నాయకులు, గ్రామస్థులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా వెల్గనూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ సహిత దాసాంజనేయ ఆలయ విగ్రహా ప్రతిష్ఠపన పూజలు వైభోపేతంగా కొనసాగాయి.

ప్రత్యేక పూజలు

వెల్గనూర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ సహిత దాసాంజనేయ ఆలయ విగ్రహా ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. యంత్ర ప్రతిష్ఠాపకులు, ప్రధానాధ్వర్యులు, వేదాగమ వాస్తు జ్యోతిష్య పండితులు పురోహిత బ్రహ్మశ్రీ వేమునూరి వెంకటాచార్యుల ఆధ్వర్యంలో అర్చక బృందంతో పూజలు చేశారు. హోమం, మహా పూర్ణాహుతి, మహా నైవేద్యం మహానీరజనం, మహాదాశ్వీచనం, ధ్వజస్తంభ ప్రతష్ఠ, మండప దేవత ఉద్వాసన ప్రత్యేక పూజలతో ఆలయంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. మూడు రోజుల నుంచి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కుటుంబసమేతంగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

వాంకిడి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సవ్వాతి గ్రామంలో సోమవారం ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ ఉప సర్పంచ్ భీంరావు ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. విగ్రహం ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని మాజీ ఉప సర్పంచ్ భీంరావ తెలిపారు.

మూడేళ్లుగా పూర్తి కాని రోడ్డు పనులు

● రాకపోకలకు వాహనదారుల అవస్థలు



కంకర తేలిన రోడ్డు

దహెగాం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలోని పోలంపల్లి గ్రామానికి నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు మూడేళ్లుగా కొనసాగుతున్నాయి. మూడు కిలోమీటర్లు బీటీ రహదారి నిర్మాణానికి రూ.2.50 కోట్లు ఎస్డీఎస్డీఎఫ్ నిదులతో బీటీ రహదారి నిర్మాణ పనులు 2022 సంవత్సరంలో ప్రారంభించారు. రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో గ్రామస్థులు ఎంతో సంతోషించారు. రెండేళ్లుగా రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ గ్రామంలో 37 కుటుంబాలు 170 మంది నివసిస్తున్నారు. అక్కడ ప్రజల అవసరాల నిమిత్తం అయినం గ్రామానికి చేరుకుని అక్కడి నుంచి దహెగాం మండల కేంద్రానికి, కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల పట్టణాలకు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారిపై అక్కడక్కడ కంకర లేచి నడవడానిక సైతం ఇబ్బందిగా మారిందని గ్రామస్థులు చెబుతున్నారు. విద్యార్థులు కాలినడక అయినం ప్రాథమికోన్నత పాఠశాలకు చేరుకొని విద్యనభ్యసిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి బీటీ రహదారిని త్వరగా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ బద్రుద్దీన్‌ను ఫోన్‌లో సంప్రదించగా సదరు కాంట్రాక్టర్‌కు చేసిన పనుల బిల్లులు రాలేదని చెప్పారు. బిల్లులు చెల్లించగానే పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

హసన్‌పర్తి మండలంలో రోడ్డు ప్రమాదం

● శ్రీరాంపూర్ వాసి మృతి ● మరొకరికి గాయాలు



ఉదయ్(ఫైల్)

హసన్‌పర్తి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని నల్లగట్టుగుట్ట సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ఆర్కే-6 కాలనీకి చెందిన బీటెక్ విద్యార్థి రామటెంకి ఉదయ్ (19) మృతి చెందాడు. ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు, ఉదయ్ తండ్రి రామటెంకి శ్రావణ్ తెలిపిన వివరాల ప్రకా రం.. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ఆర్కే-6 కాలనీకి చెందిన రామటెంకి శ్రావణ్‌పుష్పలత దంపతుల పెద్ద కుమారుడు రామటెంకి ఉదయ్ (19) అనంతసాగర్ ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ట్రిపుల్‌ఈ చదువుతున్నాడు. ఆదివారం ఎస్సార్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాలకు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థిని రాంశెట్టి రజితను తన ద్విచక్రవాహనంపై తీసుకుని వరంగల్ భద్రకాళి ఆలయానికి బయలుదేరాడు. ఈ క్రమంలో మార్గ మధ్యలో హసన్‌పర్తి నల్లగట్టుగుట్ట సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న గూడ్స్ వాహనం వేగంగా ఢీకొట్టింది. దీంతో రామటెంకి ఉదయ్‌తో పాటు ఖమ్మం జిల్లా దొండపాడు మండలం చింతలపాలెంకు చెందిన రాంశెట్టి బాబురావు పెద్ద కూతురు రాంశెట్టి రజితకు తీవ్రగాయాల య్యాయి. స్థానికులు108కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన వీరికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంరతం ఎంజీఎంకు తరలించగా అప్పటికే ఉదయ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం రాంశెట్టి రజిత పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఉదయ్ తండ్రికి నలుగురు సంతానం. ఉదయ్ తండ్రి శ్రావణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు తెలిపారు.

జిల్లాలో శ్రీరామనవమి సందడి



ఆసిఫాబాద్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు



రెబ్బెన కోదండ రామాలయంలో కల్యాణానికి హాజరైన భక్తులు

యువ ఉద్యోగులకు క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డేను పురస్కరించుకొని యువ ఉద్యోగులకు నిర్వహించే క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా మాట్లాడుతూ మే డేను పురస్కరించుకొని సీపీఐ నాయకుడు నర్సయ్య జ్ఞాపకార్థం క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. అన్ని గనులు, విభాగాలలో 40 శాతం మంది యువ ఉద్యోగులు ఉన్నారని, ఈ పోటీల ద్వారా వారి ప్రతిభను వెలికితీస్తామని అన్నారు. భవిష్యత్తులో సింగరేణి యాజమాన్యం నిర్వహించే పోటీల్లో సత్తా చూపుతారని, క్రీడలతో ఉద్యోగుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని చెప్పారు. మొదటగా ఆర్కే 5 గని కార్మికులకు మ్యాచ్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సకినాల నర్సయ్య, పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు, ట్రేడ్స్‌మెన్ ఉపాధ్యక్షుడు సురేష్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు చేపట్టాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు చేపట్టాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లుకు గోదావరి ఖనిలో వినతిపత్రం అందించారు. అనం తరం మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా వివిధ కేటగిరీల్లో యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు ఖాళీలు ప్రకటించకుండా, పదోన్నతులు కల్పించకుండా శ్రమదోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. పదోన్నతులు కల్పించి ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలని కోరారు. అలాగే గైర్హాజరు కార్మికులకు రకరకాల పేర్లతో మానసిక ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. డిస్మిసల్ కార్మికులకు తిరిగి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. కార్మికులను ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, నాయకులు అరుణ్ కుమార్, రమేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి భవిష్యత్‌కు ఐక్య పోరాటాలు అవసరం



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

మందమర్రిటౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ అభివృద్ధికి ఐక్య పోరాటాలు అవసరమని సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, రాజేందర్‌లు పేర్కొన్నారు. మందమర్రి ఏరియాలోని రామకృష్ణపూర్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో రానున్న రోజులన్నీ గడ్డు రోజులన్నారు. పాత గనులు మూత పడుతున్నాయని, కొత్త గనులు రావడం లేదని, దీంతో ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతాయన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కొత్త గనుల ఏర్పాటుపై నోరు మెదకపోవడం సరైంది కాదన్నారు. కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామస్వామి, శ్రీనివాస్, వెంకటేష్, భరత్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎస్ గోదాంను సందర్శించిన డీసీఎస్‌వో

నస్పూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ పట్టణంలోని తీగల్ పహాడ్‌లో గల ఎంఎల్‌ఎస్ పాయింట్ గోదాంను ఆదివారం జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి బ్రహ్మారావు సందర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి సన్నబియ్యంను బస్తాలను లారీ నుంచి దింపుతున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా వచ్చిన వర్షానికి కొన్ని బియ్యం బస్తాలు తడిచిపోయాయి. వెంటనే గోదాంలోకి బస్తాలను తరలించి బియ్యంను అర బెట్టారు. దాదాపు 15 క్వింటాళ్ల బియ్యం తడిచినట్లు సమాచారం. తడిచిన బియ్యాన్ని జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి బ్రహ్మారావు, టెక్నికల్ ఆఫీసర్ రజిత పరిశీలించారు. బియ్యం తడవడానికి గల కారణాలను గోదాం ఇన్‌చార్జీ శంకర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ నాగరాజు, హమాలీలను అడిగి తెలుసుకున్నారు.



ఆరబెట్టిన బియ్యం

కన్నులపండువగా శోభాయాత్ర

చెన్నూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆంజనేయ దీక్షాస్వాములు పట్టణ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. పట్టణంలోని ప్రతాప మారుతి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాముల చిత్రపటాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.




దండేపల్లి, చెన్నూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ప్రతాప మారుతి ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గాంధీ చౌక్, శివాలయం, జగన్నాథ స్వామి ఆలయ వీధుల గుండా కొనసాగింది. శ్రీరామ నామస్మరణతో పట్టణ వీధులు మార్మోగాయి. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, హనుమాన్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

దండేపల్లి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని సీతారాముల ఉత్సవ విగ్రహాలను హనుమాన్ దీక్షాపరులు, భక్తులు ఆదివారం రాత్రి శోభాయాత్ర నిర్వహించారు. సీతారామచంద్ర స్వాముల విగ్రహాలను పల్లకిలో పెట్టి దండేపల్లిలో స్థానిక రామాలయం నుంచి పలువీధుల గుండా బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళ హారతితో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై స్వరూపరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి పల్లకి సేవలను మోశారు.

మంచిర్యాలక్రైం (ఆంధ్రజ్యోతి): పాత మంచిర్యాలలో ఆదివార రాత్రి భక్తులు సీతారామ లక్ష్మణహనుమాన్ ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు కోలాటంతో అలరించారు.

హైకోర్టు మాజీ న్యాయమూర్తిని కలిసిన కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణ

జన్నారం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గుండా చంద్రయ్యను కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. చంద్రయ్య మాట్లాడుతూ రాజకీయ నాయకులు పేద ప్రజలకు సేవ చేయాలని, వారి సంక్షేమం కోసం పాటు పడాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

మంచిర్యాల క్రైం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం కాలేజి రోడ్డులోని గౌతమేశ్వర ఆలయం వద్ద ద్విచక్రవాహనంపై తిరుగుతూ వెక్కిరింపు చేసిన యువకుడికి షీటీం ఎస్‌ఐ హైమ కౌన్సెలింగ్ నిర్వహించారు దేవాలయాల వద్ద షీటీం ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా వెక్కిరింపులు చేస్తున్న వారిని షీటీం అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 6303923700 నంబర్‌కు కాల్ చేయాలని వారు సూచించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో రణదీవే వర్ధంతి

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యల కోసం పోరాటం చేసిన సీఐటీయూ వ్యవస్థాపకుడు రణదీవే వర్ధంతిని ఆదివారం పట్టణంలో నిర్వహించారు. సీఐటీయూ బ్రాంచి ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి ఆధ్వర్యంలో నాయకులు రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, సిహెచ్‌పీ పిట్ కార్యదర్శి ఐందాల శ్రీనివాస్, నాయకులు వెంకటేష్, భరత్, రాజకుమార్, మల్లేశ్, శ్రీధర్,లు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు రణదీవే వర్ధంతిని పట్టణంలోని ఐబీలో ఆదివారం సీఐటీయూ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం నాయకులు మాట్లాడుతూ సీఐటీయూసీ అభివృద్ధికి రణదీవే ఎంతో కృషి చేశారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికిఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, నాయకులు సాగర్, రవి, రాజన్న, విలాస్, రాజలింగు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణం.. కమనీయం..

భద్రాద్రిలో వైభవంగా సీతారాముల పరిణయం

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

భక్తి పారవశ్యంలో సినీ నటి కొణిదెల నిహారిక



ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

కల్యాణ వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, డిప్యూటీ సీఎం భట్టి దంపతులు

టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు



కల్యాణం అనంతరం తిరువీధి సేవకు బయలుదేరిన సీతారాములు



రామాలయంలో అర్చక బృందంతో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ వంశీక్రిష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు నాయకులు ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ క్యాతన్‌పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి కృషి ఫలితంగానే పూర్తయిందని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం



క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

కారణంగానే బ్రిడ్జీ నిర్మాణం పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచిన వివేక్ వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సంవత్సరంలోనే బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావడానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు సుధాకర్, పుల్లూరు కళ్యాణ్, గోపు రాజం, గోపతి భానేష్, గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, బింగి శివ, ఎర్రబెల్లి రాజేశ్, కొక్కుల సతీష్, లాడెన్, మహిళ నాయకురాళ్లు పుష్ప, సునిత, తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మంచిర్యాలక్రైం, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం తిలక్‌నగర్‌లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్టు మంచిర్యాల ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2100 తో పాటు నాలుగు మొబైల్, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డుకు మరమ్మతులు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్‌లోని ఓ రోడ్డుకు మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఏల్పుల రవీందర్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు నుంచి ప్రగతి మైదానం వరకు రోడ్డు పాడైపోయి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఏల్పుల రవీందర్ తన సొంత డబ్బు 45 వేలతో సర్వీసు రోడ్డు వద్ద ర్యాంపు నిర్మించడమే కాకుండా, గుంతలున్నచోట వాటిని పూడ్పించారు. దీంతో ఆయనను స్థానికులు అభినందించారు.

కొండగట్టుకు పాదయాత్ర

నెన్నెల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందులపల్లి హనుమాన్ భక్తుల కొండగట్టుకు పాదయాత్ర ఆదివారం ప్రారంభమైంది. స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసి కాలినడకన బయలుదేరారు. వారి కుటుంబ సభ్యులు మంగళహారుతలతో వీడ్కోలు పలికారు. ఐదురోజుల పాటు నడిచి అంజన్న సన్నిధికి చేరుకుంటామని వారు తెలిపారు. కొండగట్టులో మాలవిరమణ చేసి తిరుగు ప్రయాణమవుతామని పేర్కొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

లక్షెట్టిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీ చౌక్ యునియన్ బ్యాంక్ ఎదురుగా శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణ వ్యాపారి పద్మ మల్లేష్ సహకారంతో ఆదివారం చలివేంద్రంను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యుడు గంప రవీందర్ మాట్లాడుతూ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రజల దాహార్తి తీర్చడం కోసం కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కటుకం రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం





మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లిలో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి రఘునాథ్ వెరబెల్లి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తోందని తెలిపారు. నాయకులు దుర్గం అశోక్, ముకేష్‌గౌడ్, వెంకటకృష్ణ, కృష్ణమూర్తి, రాజ్‌కుమార్, కర్రె లచ్చన్న, మల్లికార్జున్, మురళీ, దుర్గా ప్రసాద్, శివ, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, నాయకులు హేమాజీ, రాచర్ల సంతోష్, కళ్యాణి, పాల్గొన్నారు.

చెన్నూరు (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరిగిన వేడుకల్లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జాడి తిరుపతి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బత్తుల సమ్మయ్య, వేడుకల కన్వీనర్ శ్రీనివాస్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీపాల్, నాయకులు రాజేశ్వర్,మాణిక్, శంకర్, రాజు, దుర్గా ప్రసాద్, మదు, మహేష్, సతీష్, సాయికుమార్, వెంకట్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జరిగిన కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎంబడి సురేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వనపర్తి రాకేష్, పీఏసీఎస్ డైరెక్టర్ పత్తిపాక సంతోష్, నాయకులు మల్లారి భూమన్న, గోళ్ల మల్లేష్, చీర్ల వెంకటేశ్వర్లు, సర్గం శంకరయ్య, రామస్వామి, ఈశ్వర్, భూమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల (ఆంధ్రజ్యోతి): మండలంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంగలి శేఖర్, నాయకులు అద్దరపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్, నాయకులు రెడ్డి బాలరాజు, పెద్దపల్లి శంకర్, దోమల రాంచందర్, సదయ్య, పోశం, సురేందర్, విష్ణువర్దన్, రంజిత్, సాయి, అనిల్ పాల్గొన్నారు.

వేమనపల్లి (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాయకులు అజయ్‌కుమార్, స్వామి, మధునయ్య, లస్మయ్య , కిశోర్, చరణ్‌రాజ్, సతీష్, మధునయ్య, పోచన్న, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట(ఆంధ్రజ్యోతి): మండలంలో జరిగిన కార్యక్రమాల్లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరిగోపాల్‌రావు, మండల అధ్యక్షుడు హేమంత్‌రెడ్డి, నాయకులు రమేష్ చంద్, నరేష్ చంద్, తమ్మినిడి శ్రీనివాస్, వెంకటరమణ, పాంచాల రమేష్ పాల్గొన్నారు.

మందమర్రిరూరల్ (ఆంధ్రజ్యోతి): మండలంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా జాయింట్ కన్వీనర్ దేవరనేని సంజీరావు, మండల అధ్యక్షుడు జనార్దన్, మాజీ ఉపసర్పంచు కర్రె రాజయ్య పాల్గొన్నారు.

భీమిని (ఆంధ్రజ్యోతి): మండలంలో జరిగిన వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ , బూత్ అధ్యక్షులు బత్తిని రమేష్ గౌడ్, ఇప్పకాయల వెంకటేష్, కొంక శ్రీనివాస్, ఇందూరి శ్రీధర్, పొల్క వెంకటేష్, సంగర్స్ బాలకిషన్ రావు పాల్గొన్నారు.

తాండూర్ (ఆంధ్రజ్యోతి): మండలంలోని అచ్చలాపూర్‌లో జరిగిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధీర్‌గౌడ్, నాయకులు సతీష్, హరీష్, జనార్దన్, విజయ్‌కుమార్, మహేష్, సాయిరాం, రమేష్, అరుణ్, రవితేజ, వెంకటేష్, సంతోష్, ఉపేందర్, వంశీ, వెంకటేష్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ ఫిల్మ్‌బోర్డు మెంబర్ ఆరుముల్ల పోచం, నాయకులు ఠాకూర్ ధన్‌సింగ్, బంగారు వేణుగోపాల్, వేముల అశోక్, కె కిషోర్, కళాధర్ రెడ్డి, కట్ట ఈశ్వరాచారి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జరిగిన కార్యక్రమంలో డీవీ దీక్షితులు, నరేష్, శ్రీనివాస్, రాయమల్లు, సంజీవరావు పాల్గొన్నారు.

గిరిజన యువకుడి ఆత్మహత్య బాధాకరం

సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

వేమనపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంగెనపల్లిలో గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. గత శుక్రవారం మంగెనపల్లిలో గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుకోగా ఆయన కుటుంబాన్ని ఆదివారం ఆయన ప్రజా సంఘాల నాయకులతో కలిసి రవి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమనపల్లి మండలంలో అగ్రవర్ణాల వారు ఆదివాసీలు, దళితులను కించపరుస్తూ దాడులకు పాల్పడుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. మండల కేంద్రంలో అగ్రవర్ణాల వేధింపులు తట్టుకోలేక కన్నయ్య అనే గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని తెలిపారు. కన్నయ్య మృతికి కారణమైన చిన్నన్న, అతని భార్యపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు బోడంకి చందు, ఉమారాణి, బ్రహ్మయ్య ఎర్మ పున్నం, బాగాల రాజన్న, మల్లేశ్వరి, సమ్మక్క, రమాదేవి, మోహన్, మహేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

భీమిని, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీగాం గ్రామానికి చెందిన కత్తెర సూర మల్లయ్యకు చెందిన ఎద్దు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై ఆదివారం మృత్యువాత పడింది. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం... ఆదివారం ఉదయం మేతకని వెళ్లిన ఎద్దుకు గ్రామంలో పొలిమేరలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తగిలాయి. దీంతో విద్యుదాఘాతంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. కాగా భీమిని పశువైద్యాధికారి పంచనామా నిర్వహించారు. ఎద్దు విలువ సుమారు రూ. 70 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. వ్యవసాయంలో ఎద్దుతోనే తనకు జీవనోపాధి అని నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. మాజీ ఎంపీటీసీ దుర్గం ప్రభాకర్ రైతును పరామర్శించారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

తాండూర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూర్ సీఐ కుమారస్వామి పేర్కొన్నారు. వొడ్నాల భీమయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రావణ్ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాదారం ఎస్‌ఐ సౌజన్యతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల ప్రజలకు ప్రతి రోజు ఐబీ చౌరస్తాకు పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో వస్తుంటారని, వారికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అభినవ సంతోష్‌కుమార్, రాజ్‌కిరణ్, ప్రదీప్‌రావు, కుమార్, చందు, ప్రశాంత్, కృష్ణమూర్తి, రాఘవి, కుటుంబీకులు శ్రావణ్, ఆద్యాసాయి, ప్రియ అశ్విని, యశోద, సంతోషి, సురేష్, మౌనిక, మనవడు అర్చన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధర్నాను విజయవంతం చేయాలి

- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి

నెన్నెల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీలను అడవుల నుంచి గెంటి వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తన్న ఆపరేషన్ కరాగ్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాదులో చేపట్టే ప్రజాధర్నాను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి పిలుపునిచ్చారు. ప్రజాధర్నా పోస్టర్లను ఆదివారం గుండ్లసోమారంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆపరేషన్ పేరిట వందలాది మందిని ఎన్‌కౌంటర్లలో మట్టుబెడ్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ జాతుల హననానికి పాల్పడుతున్న ఆపరేషన్ కరాగ్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు తీవ్రంగా ఖండించాలన్నారు. ప్రజాధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దుగుట రెడ్డి, బాపు, మల్లేష్, లింగన్న, లక్ష్మీ, మల్లీశ్వరి, చరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధర్నా పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

లక్షెట్టిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తారీకున హైదరాబాద్‌లో నిర్వహించే ప్రజాధర్నా పోస్టర్లను ఆదివారం మండలంలోని చల్లంపేట గ్రామంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ ఏరియా కార్యదర్శి దొండ ప్రభాకర్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులపై బీజేపీతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హత్యాకాండకు తెగబడుతున్నాయని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ప్రజాధర్నాకు అధిఖ సంఖ్యలో ఆదివాసీలు, గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సూరు పటేల్, చిత్రు, లచ్చన్న, సోము, జంగు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు

విద్యార్థినులకు అభినందన

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం జిల్లాకు చెందిన విద్యార్థినులు ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటడంతో ఆదివారం పలువురు అభినందించారు. దీప్తి, ఎంకీర్తన, సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించారని నెట్‌బాల్ జిల్లా అధ్యక్షుడు అలీబీన్ అహ్మద్ తెలిపారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో నెట్‌బాల్ రాష్ట్ర అధ్యక్షుడు విక్రం ఆదిత్యరెడ్డి, కార్యదర్శి శిరీష రాణి, కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌లో కల్యాణానికి హాజరైన భక్తులు


తిర్యాణిలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న సభ్యులు


వాంకిడిలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు


కౌటాల ప్రాణహితలో తెప్పోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కమనీయం.. కల్యాణం



» జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
» కన్నుల పండువగా సీతారాముల కల్యాణం » పెద్ద సంఖ్యలో భక్తుల హాజరు


ఆసిఫాబాద్‌లో కల్యాణం సందర్భంగా తాళి చూపుతున్న అర్చకుడు

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో సీతారాముల కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్ శ్రీ కోదండరామాలయం ఆవరణలోని కల్యాణ మండపంలో వేదపండితులు నిమ్మకంటి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో రాజశేఖర్ శర్మ, పూర్ణచందర్, శిరీష్ శర్మ, అభయ్ ఆచార్య, నరేష్ శర్మ, విజయ్‌కుమార్, ఆనంద్ ఆచార్య, తిరుపతిలు వేదమంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలతో జన్కాపూర్‌లో శోభాయాత్ర నిర్వహించారు. పద్మశాలి, బీసీ సంక్షేమ సంఘం, వాసవి క్లబ్, శ్రీ వాసవి హైస్కూల్, యూత్ కాంగ్రెస్ పార్టీ, సాయిని సంతోష్ అండ్ బ్రదర్స్, మహానంది ఆగ్రో జెనటిక్స్ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, సినీ దర్శకులు, నిర్మాత దండనాయకుల సురేష్‌కుమార్, మాజీ ఎంపీ పీలు మల్లికార్జున్, బాలేగౌడ్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్‌సిల్క్ రాంమందిర్ ఆలయం, కోదండరామాల యం, ఈఎస్‌ఐ ఆసుపత్రి ఆవరణలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం, టెంపుల్ కాంప్లెక్సులో, ఓల్డు కాలనీ హనుమాన్ ఆలయం, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ కన్యాకపరమేశ్వరి ఆలయం, శివాలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. పట్టణంలోని 30 వార్డుల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే హరీష్ బాబు వివిధ పార్టీల నాయకులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణం అనంతరం భక్తులకు ప్రసాదవితరణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు గోలేటి టౌన్ షిప్, నవేగాం గ్రామా ల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఎస్‌టు జీఎం రాజమల్లు తదితరులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలయాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాముల కల్యాణం నిర్వహించారు. మండల కేంద్రంలో భక్తులు సీతారాముల చిత్రపటాలతో శోభాయాత్ర నిర్వహించారు.

చింతలమానేపల్లి(ఆంధ్రజ్యోతి): మండ లంలోని శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కర్జవెల్లి ఓంకార ఆశ్రమం, గీతామందిర్ వద్ద సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): ఆయా గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య వైభవోపేతంగా కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్‌లు పాల్గొని తీర్థప్రసాదలు స్వీకరించారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివకేశవ ఆలయం, లగ్గాం ఉమాచంద్రశేఖర ఆలయం, కుంచవెల్లిలోని రామలింగేశ్వర స్వామి ఆలయం, అయినం, హత్తిని, చిన్నరాస్పెల్లి, గిరివెల్లి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని శివకేశవ ఆలయంలో ఎమ్మెల్యే హరీష్‌బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్‌లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బెజ్జూరు (ఆంధ్రజ్యోతి): ఎల్కపల్లి, బెజ్జూరు, చిన్నసిద్దాపూర్, కుశ్నపల్లి, మర్తిడి, పాపనపేట, అంబగట్టు, బారెగూడ తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. బెజ్జూరు మండల కేంద్రంలో నిర్వహించిన సీతారాముల కల్యా ణానికి ఎమ్మెల్సీ దండె విఠల్ హాజరై మొక్కులు చెల్లించుకన్నారు

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రామాలయంలో అంగరంగవైభవంగా సీతారాముల కల్యాణం జరిపించారు. అలాగే తుమ్మిడిహెట్టి పుష్కరఘాట్ వద్ద తెప్పోత్సవం నిర్వహించి ప్రాణహిత నదిలో పడవపై సీతారాముల విగ్రహాలను జలాభిషేకం చేశారు. అనంతరం కార్తీక్ మహారాజ్ ఆలయంలో కల్యాణం నిర్వహించారు. ఓంకార ఆశ్రమంలో నిర్వహించిన కల్యాణానికి భద్రాచలం, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకు వచ్చిన తలంబ్రాలతో పాటు పట్టు వస్త్రాలను శోభాయాత్రగా తీసుకెళ్లారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని శివాలయంలో సీతారాముల కల్యాణం కమనీయంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి మాలాదారణ భక్తులు స్థానిక శివాలయం నుంచి నెహ్రూనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం కల్యాణం వేదపండితులు బాపుదేవ్‌కులకర్ణి నిర్వహించారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): రామాలయాల్లో సీతారాముల కల్యాణ మ హోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. బంబారలోని రామాలయంలో నిర్వహిం చిన వేడుక ల్లో మాజీ జడ్పీటీసీ అజయ్‌కుమార్ దంపతులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో గల రామాలయం సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండవగా జరిగింది. ఎమ్మెల్సీ దండె విఠల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిర్యాణి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కోదండరామాలయంతో పాటు గంబీరావుపేట, తలండి గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రసాదం అందజేశారు.


కాగజ్‌నగర్ నవ్‌గాం బస్తీలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్‌బాబు


సిర్పూర్(టి): కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దండె విఠల్

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలం ఇప్పల్‌నౌగాంకు చెందిన నికోరే బాపూజీ(38) అనే వ్యక్తి శనివారం రాత్రి వ్యవసాయ చేను వద్ద సోలార్ విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందాడు. సీఐ రవీందర్, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపూజీ తన అన్నకు చెందిన ఎద్దులు ఇంటికి రాక పోవడంతో వెతకడానికి వెళ్లాడు. రాథోడ్ వివేక్‌కుమార్‌కు చెందిన వ్యవసాయ బావి వద్ద ఉన్న కెనాల్‌లో సోలార్ కరెంటు తీగలు తాకి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు బాపూజీ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఐ తెలిపారు.

‘ఆంధ్రజ్యోతి’ కథనానికి స్పందన..

విద్యుత్ లూజ్ లైన్లకు మరమ్మతులు


మరమ్మతులు చేపడుతున్న విద్యుత్ శాఖ సిబ్బంది

పెంచికలపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతపల్లి గ్రామ శివారులో పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు చేతికందే ఎత్తుతో వేలాడుతుండడంతో అధికారులు ఆదివారం మరమ్మతులు చేపట్టారు.. మండలంలోని పోతపల్లి గ్రామ శివారులో కోత దశలో ఉన్న పంట పొలాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడడంతో ప్రమాదం పొంచి ఉన్న విషయాన్ని శనివారం ‘ఆంధ్ర జ్యోతి’ జిల్లా అనుబంధంలో ప్రచురితమైన ‘ ప్రమాదకరంగా విద్యుత్ తీగలు’ కథనానికి విద్యుత్ శాఖాధికారులు స్పందించారు. ఆదివారం నలుగురు సిబ్బందితో వేలాడుతున్న విద్యుత్ తీగలను సవరించారు. సమస్య పరిష్కారమవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళలకు వడ్డీలేని రుణాలు

- స్వయం సహాయక సంఘాల బలోపేతంపై ప్రభుత్వం దృష్టి
- ఆర్థికంగా బలపడేందుకు ప్రోత్సాహం
- వివిధ ప్రభుత్వ పనుల్లో భాగస్వామ్యం కల్పించాలని యోచన


స్వయం సహాయక సంఘాల సమావేశంలో పాల్గొన్న మహిళలు(ఫైల్)

పెంచికలపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడంతో పాటు వివిధ ప్రభుత్వ పనుల్లో వారిని భాగస్వాములు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫాంలు కుట్టు పనిని మహిళా సంఘాలకే అప్పగించిన ప్రభుత్వం స్వయం ఉపాధి రంగాల్లోనూ ప్రోత్సహించాలని యోచిస్తోంది. జిల్లాలోని పలు స్వయం సహాయక సంఘాలు చిన్న తరహా పరిశ్రమలు, తదితర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధిలో రాణిస్తున్నారు. వడ్డీ లేని రుణాలు అందిస్తే మరింత పురోగతి సాధ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. గతంలోనే స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే వారు. సభ్యులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే ఆయా సంఘాలకు ప్రభుత్వం తిరిగి వడ్డీ మొత్తం చెల్లించేది. గత ప్రభుత్వ హయాంలో వడ్డీ రాయితీ చెల్లింపులు ఆగిపోయాయి. అయితే స్వయం సహాయక సంఘాలకు మళ్లీ వడ్డీ లేని రుణాలు అందించా లని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి ఆరు నెలలకు ఒక సార మహిళా సంఘాలకు వడ్డీ చెల్లింపులు చేసేందుకు కసరత్తు చేస్తుంది. అలాగే స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు అనుకోని కారణాలతో మరణించిన వారు తీసుకున్న రుణం మాఫీ చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.

జిల్లా వివరాలు

మొత్తం స్వయం సహక సంఘాలు	7,916
ఇందులో గ్రామ సంఘాలు	398
మండల సమాఖ్యలు	15
మొత్తం సభ్యుల సంఖ్య	90,378

● ఉమ్మడి రాష్ట్రంలో..

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందుకు మహిళా సంఘాల సభ్యులకు అభయ హస్తం, ఆమ్ ఆద్మీ జనశ్రీ వంటి పథకాలతో బీమా అమలయ్యేది. సభ్యురాలితో పాటు ఆమె భర్తకు సైతం ఇది వర్తింపజేశారు. ఎలాంటి మరణానికైనా రూ.30 వేలు బాధిత కుటుంబానికి అందించే వారు. ప్రస్తుతం వారికి బీమా పథకాలు రద్దు కావడంతో ఎలాంటి భరోసా లేకుండా పోయింది. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలలో సభ్యురాలుగా ఉన్న ప్రతీ మహిళకు రూ.5 లక్షల బీమా వర్తింపజేసేందుకు నిర్ణయించింది. 18 నుంచి 60 ఏళ్ల వారికి ఈ బీమా సౌకర్యం కల్పించారు. దీనికి సంబంధించిన ప్రీమియం సైతం ప్రభుత్వమే చెల్లించనుంది. అలాగే ఒక గ్రామ సమైక్య సంఘం పరిధిలోని సంఘాలను కోటిరూపాయల వరకు రుణం మంజూరు చేయనున్నారు. ఆసక్తి ఉన్న రంగాలలో వృత్తి నైపుణ్యం శిక్షణ అందించి వారు ఆర్థికంగా నిలుపుకునేందుకు అవసమైన చర్యలు తీసుకోనున్నారు.

ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం..
- శ్రీదేవి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు



రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమం వడ్డీ లేని రుణాలు అందిస్తే మహిళలు ఎక్కువ మంది లోన్లు తీసుకునేందుకు ముందుకు వస్తారు. ఇది స్వయం ఉపాధిలో రాణించడానికి ఎంతగానో దోహదపడుతుంది. ప్రమాదవశాత్తు సభ్యురాలు మరణిస్తే బాధిత కుటుంబానికి బీమాతో ధీమా కల్పించినట్లు అవుతుంది.

సద్వినియోగం చేసుకోవాలి..
- దత్తారాం, డీఆర్‌డీవో



ప్రభుత్వం ఇచ్చే వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి. మళ్లీ జీరో వడ్డీతో రుణా లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే మహిళలకు ఐదు లక్షల బీమా తీసుకునేందుకు కూడా నిర్ణయించంది. దీనిపై చర్యలు తీసుకుంటున్నాం.

బీజేపీ బలోపేతమే ధ్యేయం


ఆసిఫాబాద్‌లో స్వీట్లు పంచుతున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బీజేపీ బలోపేతమే ధ్యేయమని పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం బీజేపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, వన్ నేషన్, వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచారు. కార్యక్రమంలో మల్లికార్జున్, పెంటయ్య, జయరాజ్, ప్రసాద్‌గౌడ్, దీపక్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కాగజ్‌నగర్‌లోఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలోనాయకులు పాల్గొన్నారు.

పెంచికలపేట/దహెగాం, (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు, దహెగాం మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం బీజేపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ధనుంజయ్, తిరుపతిగౌడ్, ప్రభాకర్‌గౌడ్, దామోదర్, సురేష్‌గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పోలింగ్ బూత్‌ల వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్ర మంలో మల్లయ్య, నవీన్, మురళీ, తుకారాం, కిష్టయ్య, బాలాజీ, పవన్ పాల్గొన్నారు.

జైనూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేస్రాం జ్ఞానేశ్వర్ అధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేవైఎం కార్యదర్శి దిలీప్, నాయకులు విఠల్, తెలంగ్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో బీజేపీ మండలాధ్యక్షురాలు లావణ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, సత్యనారాయణ, అశోక్, దివాకర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మర్తిడిలో బీజేపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, ఇందిరా, కమల, దిలీప్, మారుతి, తిరుపతి, రాకేష్, మహేందర్, రామయ్య, భిక్షపతి, మల్లేష్, బాలరాజు, రవి, నారాయణ, పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బీజేపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కెరమెరి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): కెరమెరి సబ్‌స్టేషన్ పరిధిలోని 33కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

గాంధీ విగ్రహం ఆవిష్కరణ

పెంచికలపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి తరాలకు గాంధీ చరిత్ర తెలిసే విధంగా గ్రామాల్లో గాంధీ విగ్రహాలు ఏర్పాటు చేయడం అభిందనీయమని, గాంధీ చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను నేటి తరం కొనసాగించాలని తెలిపారు. ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ అహింసా మార్గంలో యువత నడవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ గణపతి, నాయకులు రాజన్న, చంద్రమౌళి, కృష్ణ, నాగన్న, భాస్కర్, రాజన్న, శంకర్‌గౌడ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.